హైదరాబాద్ వార్త



# ఆడపిల్ల పుట్టిందని..

➡ కూతుర్ని నేలకేసి కొట్టిన ఆటో డ్రైవర్

➡ ఆడపిల్లలు పుడుతున్నారని తండ్రి కర్కశం

నిందితుడు

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త : సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏసీఘట్‌లో దారుణం జరిగింది. కన్న కూతురిని తండ్రి కర్కశంగా కొట్టాడు. నలుగురు సంతానం గత ఇతడు పదే పదే ఆడ పిల్లలు పుడుతున్నారని ఈ దారుణానికి పాల్పడ్డాడు. బాసిత్ అలీ ఖాన్ అనే ఆటో డ్రైవర్ పనికి వెళ్లే సమయంలో తన మూడో కూతురు సకినా ఏడ్చింది. దీంతో సహనం కోల్పోయిన తండ్రి బాసిత్ అలీ ఖాన్ చిన్నారిని అతి దారుణంగా కొట్టాడు. పాపను నేలకేసి కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తల్లి చిన్నారిని సమీపంలో ఉన్న నిలోఫర్ హాస్పిటల్‌కు తీసుకెళ్ళింది. అక్కడ డాక్టర్ల సూచన మేరకు చిన్నారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక ఉస్మానియా ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న బాసిత్ అలీ కాన్‌కు నాలుగురు సంతానం. నలుగురు ఆడపిల్లలే. 2015లో సన అనే మహిళను బాసిత్ ప్రేమ వివాహం చేసుకున్నారు. భార్య సన ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, బాసిత్ అలీ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. వరుసగా ఆడపిల్లలు పుట్టడంతో భార్య, పిల్లలపైన దాడి చేసేవాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సినిమా ఆలస్యమైందని ప్రేక్షకుల నిరసన

### బంజారాహిల్స్ పివిఆర్ థియేటర్ వద్ద ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త : బంజారాహిల్స్ పవిఆర్ ఆర్‌కె సినీ ప్లెక్స్‌థి యేటర్ వద్ద ఆందోళన నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం 1.15గంటలకు మొదలు కావాల్సిన సీతారామం మూవీ షో గంటన్నర అయినా స్టార్ట్ కాలేదు. అయితే టెక్నీకల్ ప్రాబ్లం వలన షో క్యాన్సిల్ చేస్తున్నట్లు పివిఆర్ యాజమాన్యం చెప్పింది. దీంతో సినిమా ప్రేక్షకులు ఆందోళన దిగారు. థియేటర్ సిబ్బందితో ప్రేక్షకులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో మీ అమౌంట్ రీఫండ్ చేస్తామని యాజమాన్యం చెప్పింది. అయితే ఆదివారం సెలవు రోజు సమయాన్ని వృధా చేశారంటూ సిబ్బందితో వాగ్వాదం చేశారు. ప్రేక్షకులు ఎంతకూ వినకపోవడంతో థియేటర్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు థియేటర్ వద్దకు చేరుకుని వివరాలు తెలుసుకొని ఉద్రిక్త పరిస్థితిని చక్కదిద్దారు.

## కాచిగూడలో.. 5వేల జాతీయ జెండాల పంపిణీ

చెప్పల్‌బజార్‌లో ఉచితంగా జాతీయ జెండాలను పంపిణి చేస్తున్న ఎక్కాల చైతన్య కన్నా

హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త : 75ఏళ్ల స్వాతంత్ర భారతం సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కాచిగూడలో పెద్ద ఎత్తున జాతీయ పతాకాల్ని ఉచితంగా పంపిణి చేశారు. కాచిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా ఆధ్వర్యంలో ఆదివారం చెప్పల్‌బజార్‌లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సుమారు 5వేల జాతీయ జెండాను పంపిణి చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కాచిగూడ డివిజన్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ జెండా పండుగను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే విధంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎవరికైనా జాతీయ జెండా అవసరమున్నచో పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలతో పాటు పిల్లలకు నోట్‌బుక్స్, మహిళలకు రాఖీలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్కాల కన్నా, కె.మురళీకృష్ణ, మున్నాసింగ్, అశోక్‌రెడ్డి, శేషు, శివరాజ్, శేఖర్, అరవింద్, అంజమ్మ, సునిత, ప్రియారెడ్డి, అలివేలు, మంజుల, లక్ష్మణ్, మహ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర శివార్లలో ప్రశాంతంగా ఎస్ఐ రాత పరీక్షలు

### కేంద్రాలను పర్యవేక్షించిన కమిషనర్ మహేష్ భగవత్

టికెఆర్ కాలేజీలో ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు హాజరైన అభ్యర్థులు

సరూర్‌నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, నాదర్‌గుల్ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఆదివారం ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మీర్‌పేట్ పోలీసుల భారీ బందోబస్తు మధ్య ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు సజావుగా జరిగాయి. టికెఆర్ కాలేజీలో జరిగిన పరీక్షకు 3284 మంది అభ్యర్థులు అదే విధంగా స్ఫూర్తి కాలేజీలో జరిగిన పరీక్షకు 856 మంది హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాలను రాచకొండ పోలీస్ కమీషనర్ ఎం.మహేష్ భగవత్ సందర్శించి బందోబస్తులో ఉన్న ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి, పలువురు ఎస్ఐలకు సూచనలు చేశారు.

### ప్రజాసంగ్రామ్ యాత్రతో బిజెపికి పూర్వ వైభవం

చిక్కడపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ లోకసభ సభ్యుడు బండి సంజయ్ చేపట్టి చేపట్టిన మూడవ దశ 'ప్రజా సంగ్రామ్ యాత్ర'లో భాగంగా ఆదివారం భూదాన్‌పోచంపల్లిలో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ ఇండస్ట్రీయల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సి.పార్థసారథి ఆదివారం మరికొంత మంది పాల్గొన్నారు. రెండు దఫాలుగా నిర్వహించిన ఈ యాత్రతో ప్రజల నుంచి విశేషంగా స్పందన లభించిందని, మూడవ దశ యాత్రలో పాల్గొంటూ కార్యకర్తలను, నాయకులను మరింత చేరువచేసేందుకు కృషి చేస్తున్నారు.



## నిమ్మకాయలతో అమ్మవారికి అలంకరణ

**సంజీవరెడ్డి నగర్..** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి శ్రావణమాస విశేష పుజలలో భాగంగా ఆదివారం నిమ్మకాయలతో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ కె.సాయి బాబాగౌడ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారిని ఎస్.అన్నపూర్ణలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఒక్కోఫైల్‌కు రూ.40వేల నుంచి..

# 60 వేల వరకు వసూళ్లు

**ఎసిబి నిఘా ఉన్నా.. ఆగని అవినీతి**

**ఆందోళనలో వినియోగదారులు**

**సిఈఐజీలో కన్సల్టెన్సీలదే హవా**

**75కిలోవాట్లు దాటిన హెచ్‌టి కనెక్షన్‌కు**

**అనుమతి తప్పనిసరని మెలిక**

**తనిఖీలు మొదలుకొని సర్టిఫికెట్ల జారీ వరకు**

**అన్నింట్లోనూ వారే కీలకం**

**డ్రాయింగ్ అప్రూవల్ నుంచి సిఈఐజీ**

**విజిటింగ్ వరకు ప్రత్యేక ప్యాకేజీ**

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: తెలంగాణ ఛీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ (సిఈఐజీ) ఆఫీసు కన్సల్టెన్సీలకు, దళారులకు అడ్డాగా మారింది. ఇక్కడ ఏళ్లుగా పాతుకుపోతున్న కొంత మంది ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా దళారులను నియమించుకుని చేతికి మట్టి అంటకుండా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. విద్యుత్ భద్రతా తనిఖీల పేరుతో ఒక్కో కేటగిరి కనెక్షన్‌కు ఒక్కో ప్యాకేజీ నిర్ణయించి అందినకాడికి దండుకుంటున్నారు. దరఖాస్తుదారుల నుంచి నేరుగా తీసుకుంటే ఏసిబికి పట్టుబడే అవకాశం ఉందని భావించి నమ్మకమైన దళారీలద్వారా ఈ తంతంగాన్ని నడుపుతున్నారు. విద్యుత్ కాంట్రాక్టర్లకు ఏ,బి గ్రేడ్ లైసెన్స్‌ల జారీ రెన్యూవల్ మొదలు కొత్తపరిశ్రమలు, అపార్ట్‌మెంట్‌లు, సినిమాహాళ్లు, వాణిజ్య భవానాలు, పాతహెచ్‌టి కనెక్షన్లు, పిరియాడికల్స్ ఇన్స్‌పెక్షన్స్ కూడా భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆయా కేటగిరీలకు చెందిన వినియోగదారులు ఈసిఈఐజీ ఇన్స్‌పెక్టర్ల తనిఖీల పేరు చెబితే బెంబేలెత్తి పోవడం గమనార్హం. సాధారణంగా 15మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు నిర్మించిన బహుళ అంతస్తుల (వాణిజ్య, నివాస) భవనాలతో పాటు 15 విద్యుత్ మీటర్లకు మించి దరఖాస్తు చేసుకున్న భవనాలకు విద్యుత్ డిమాండ్ 75కిలోవాట్స్‌కు మించిన హెచ్‌టి కనెక్షన్లు జారీకి సిఐజీ అనుమతిని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. దీన్ని అవకాశంగా తీసుకుని పలువురు సిఈఐజీ ఇన్‌స్పెక్టర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

**విజిటింగ్‌కు వస్తే కారులోంచి దిగకుండానే..** శివారు ప్రాంతాలైన మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటుందని ఇక్కడ నివాస, వాణిజ్య అవసరాల కోసం ఔటర్‌కు అటుఇటుగా ఆనుకుని కొత్తగా అనేక బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. ఐటీ ఉత్పత్తులు సహా ఫార్మా పరిశ్రమలతో ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్ సినిమాథియేటర్లు, స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్బులు భారీగా వెలుస్తున్నాయి. వీటికి విద్యుత్ కనెక్షన్లు జారీ చేయాలంటే ముందుగా సిఈఐజీ నుంచి నిరంభ్యంతర పత్రం పొందాల్సి ఉంది. భవిష్యత్‌లో విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ మేరకు విద్యుత్ వైరింగ్ సహా స్విచ్ బోర్డులు, ప్లగ్‌లు, జంక్షన్‌బాక్స్‌లు, ప్యానల్ బోర్డులు, మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎర్తింగ్ సిస్టం పరికరాల ఏర్పాటు వాటి నాణ్యతను పరిశీలించడానికి ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకుని నిరంభ్యంతర పత్రం జారీ చేస్తుంటారు. ఆతర్వాతే విద్యుత్ అధికారులు ఆయా భవనాలకు మీటర్లు, కనెక్షన్లు జారీ చేస్తుంటారు. అయితే అడిగినంత ఇచ్చి.. ప్రత్యేకంగా కారును ఏర్పాటు చేసి విజిటింగ్‌కు తీసుకెళ్తే.. కనీసం కారు డోర్ తెరవకుండా బయటి నుంచే చూసి ఎన్‌ఓసిలు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ఒక్కో భవనం తనిఖీకి రూ.20వేలకు పైగా తీసుకుంటున్నటు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ కాంట్రాక్టర్లకు లైసెన్స్ జారీలోనూ భారీగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

**స్పష్టత లేకపోవడమే..** ఎంత ఎత్తులో ఉన్న భవనానికి, ఎన్నికిలోవాట్లకు మించిన భవనాలకు ఈసీఈఐజీ కావాలనే అంశంపై ఇటు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇంజనీర్లు, అటు భవన నిర్మాణ పనుల్లో విద్యుత్ వైరింగ్ పనులు దక్కించుకున్న ప్రైవేట్ విద్యుత్ కాంట్రాక్టర్లకు కూడా దీనిపై సరైన అవగాహన లేదు. అధికారుల్లోనే కాదు ప్రజల్లోనూ దీనిపై పెద్దగా అవగాహన లేదు. దీంతో వారు దీన్ని అవకాశంగా తీసుకుంటున్నారు. వారికి అవగాహన కల్పించాల్సింది పోయి.. అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారు. కేవలం సిఈఐజీ ఇన్స్‌పెక్టర్లు మాత్రమే కాదు.. డ్రాయింగ్ అప్రూవల్ కన్సల్టెన్సీలు, డిస్కం ఏడీఈలు, సబ్ ఇంజనీర్లు ,ఏఈలు విద్యుత్ కాంట్రాక్టర్లు ఇలా ఎవరికి వారు భవన యజమానులను మోసం చేస్తున్నారు. ఆయా సర్టిఫికేట్ల పేరుతో వారినుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.

**అంచానాలకు మించి ఖర్చులు..** నిజానికి వినియోగదారులు ఎంచుకున్న లోడు వివరాలతోపాటు కంపెనీ సర్టిఫికేట్ పనిపూర్తి సర్టిఫికేట్, టెస్టు రిపోర్టు సహా ఫీజు చెల్లించాలి. రిపోర్టు అన్ని సమర్పించిన మూడురోజుల్లో తనిఖీ చేయాలి. తనిఖీ చేసిన మరుసటిరోజే నిరభ్యంతర పత్రం జారీ చేయాల్సి ఉంది. మొత్తం ప్రక్రియ 11రోజుల్లో పూర్తి కావాల్సి ఉంది. కానీ రోజుల తరబడి తిప్పుకుంటున్నారు. నిజానికి ఇందుకు అన్ని రాకల చార్జీలు కలిపితే రూ.15 నుంచి 20వేలకు మించదు. కానీ ఈమధ్య దళారులు ఆయా వినియోగదారుల నుంచి రూ.60నుంచి 80వేల వరకు వసూలు చేస్తుండటం గమనార్హం.

## ఇద్దరిని బలిగొన్న నీటిసంపు

**శుభ్రం చేసేందుకు వెళ్లిన బాలుడు..**

**సాయం చేసేందుకు వెళ్లిన యజమాని..**

**విద్యుత్‌షాక్‌తో దుర్మరణం**

భవాని ప్రసాద్ (ఫైల్)

జానారెడ్డి (ఫైల్)

దుండిగల్, ఆగస్టు 7 ప్రభాత వార్త : నీటిసంపులోని సబ్‌మెర్సిబుల్ మోటర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో సంపు శుభ్రం చేసేందుకు వెళ్ళిన ఓ బాలుడితో పాటు సాయం చేసేందుకు వెళ్ళిన ఇంటియజమాని విద్యుత్‌షాక్‌కు గురై దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా. మాసన్నపల్లేకు చెందిన జానారెడ్డి (30), మహేశ్వరి దంపతులు. వీరికి నాలుగు సంవత్సరాల వయసున్న కీర్తిరెడ్డి అనే కూతురు ఉంది. దంపతులు ఇరువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. గత మూడు సంవత్సరాల క్రితం దుండిగల్ మున్సిపాలిటి పరిధి మల్లంపేటలోని డ్రీమ్స్ వ్యాలీలో ఇండిపెండేంట్ ఇల్లును కొనుగోలు చేసి అందులోనే నివాసం ఉంటున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో దంపతులు ఇరువురు ఇంటి వద్దనే ఉన్నారు. ఈక్రమంలో మల్లంపేటకు చెందిన భవాని ప్రసాద్(11)తో పాటు మరో బాలుడు ఉదయం 11గంల సమయంలో జానారెడ్డి ఇంటికి చేరుకొని వారి నీటి సంపును శుభ్రం చేస్తామని ఇంటి యజమానిని ఒప్పించారు. దీంతో సంపును శుభ్రం చేసేందుకు భవాణిప్రసాద్ సంపులోనికి దిగగా అతని సాయం చేసేందుకు యజమాని జానరెడ్డి సైతం లోపలికి దిగాడు. ఈనేపథ్యంలో సంపులోని సబ్‌మెర్సిబుల్ మోటార్‌కు విద్యుత్ సరఫరా అవుతుండటంతో ఇద్దరు విద్యుత్‌షాక్‌కు గురైయ్యారు. గమనించిన జానారెడ్డి బార్య మహేశ్వరి కేకలు వేయడం తో ఇరుగు పొరుగు వారు అక్కడికి చేరుకొని విద్యుత్ మెయిన్‌ను ఆఫ్ చేశారు. తీవ్రంగా గాయపడిన జానారెడ్డి, భవాణిప్రసాద్‌లను చికిత్సకోసం బాచుపల్లిలోని ఓ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే ఇద్దరు మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుల కుటుంబసభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. విద్యుత్‌షాక్‌తో జానారెడ్డి, భవాణిప్ర సాద్‌లు మృతిచెందడంతో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## మణికొండలో హుక్కా సెంటర్‌పై దాడి

### 9మంది అరెస్టు

పోలీసులు అదుపులోకి తీసుకున్న యువకులు

గచ్చిబౌలి, ఆగస్టు 7 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్దంగా కొనసాగుతున్న హుక్కా సెంటర్ల మీద రాయదుర్గం పోలీసులు దాడులు చేపట్టారు. మణికొండలో అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా సెంటర్ మీద ఆదివారం దాడి చేసిన పోలీసులు నిషేదిక హుక్కాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 9మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ పోకలవాడలో గల 9స్టార్ హిల్స్ అపార్టుమెంటులో అక్రమ హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఆదివారం మద్యాహ్నం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 9మంది యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి 6 హుక్కా పార్టులు, 6 డబుల్ యాపిల్ ఫ్లేవర్స్, 12 హుక్కా పైపులు, 3 కోల్ బాక్సులతో పాటు 7వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా హుక్కా సెంటర్ నిర్వాహకుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కవిత్వ వ్యవసాయం చేస్తున్న గీతామాధవి అభినందనీయురాలు

### సినీనటులు, రచయిత తనికెళ్ళ భరణి

చిక్కడపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: తెలుగు భాషను, నుడికారాన్ని మరిచిపోకుండా రచనలు చేస్తున్న కవయిత్రి కె.గీతామాధవి అభినందనీయురాలని ప్రముఖ సినీనటుల, రచయిత, దర్శకులు తనికెళ్ళ భరణి అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వంశీ స్వర్ణోత్సవాల సందర్భంగా వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.గీతామాధవి(కె.గీత)కు ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి హేమలత-వంశీ' జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, తెన్నేటి సుధాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. తనికెళ్ళ భరణి మాట్లాడుతూ గొప్ప రచయిత్రి కె.గీతామాధవి అని,తన భర్త సహకారంతో ఎన్నో గొప్ప గొప్ప రచనలు చేశారని, మంచి కవిత్వ వ్యవసాయాన్ని సాగిస్తున్న గొప్ప రచయిత్రి గీతామాధవి అని అన్నారు.

# భారీగా పెరగనున్న వినాయక విగ్రహాల ధరలు

**గత ఏడాది కంటే దూల్‌పేట్‌లో విగ్రహాల తయారీ తక్కువే**

**శివారు ప్రాంతాలల్లో కనిపించని విగ్రహాల తయారీ**

గోషామహల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: వినాయకుని పండుగ వచ్చిందంటేచాటు. దూల్‌పేట ప్రాంతంలో రకరకాల వినాయక విగ్రహాల తయారీ జోరుగా జరుగుతుందనేది. ఒకప్పటి మాట.. విగ్రహాల తయారీపై ప్రభుత్వం అంక్షలు.. తయారీకి ఉపయోగించే ముడి సరుకులు అకాశానికి పెరగడంతో దూల్‌పేట్ కళాకారులు,శివారు ప్రాంతాలల్లో వినాయక విగ్రహాలను తయారు చేసే కళాకారులు కొంత సంధిగంలో పడ్డారు.వినాయక విగ్రహాల తయారీకి కళాకారులకు అనుకూలంగా తీర్పు రావడంతో కళాకారులు విగ్రహాలను తయారు చేసేందుకు డబ్బులు లేక జంకుతున్నారు. కళాకారులకు వడ్డీలకు కూడా డబ్బులు దొరకని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఈసారి దూల్‌పేట్ ప్రాంతంలో 30శాతానికి మించి విగ్రహాల తయారీ కనిపించడంలేదు. వివిధ రూపాలతో కూడిన విఘ్నేశ్వర్వుని ప్రతిమలను దూల్‌పేట పరిసర ప్రాంతాల కళాకారులు తయారీ ప్రారంభించి నగరంలోని వీధి వీధినా వినాయక ప్రతిమలు నెలకొల్పి పూజలలు జరిపే మండప నిర్వాహకులకు విక్రయిస్తారు.నగరం నలుమూలలా నెలకొల్పే వినాయక ప్రతిమలు దాదాపుగా దూల్‌పేట పరిసర ప్రాంతాలనుంచే తరలి వెళ్లడం జరుగుతుంది. ఇదిలా ఉండగా వినాయకచవితి మరో 22 రోజులు ఉండడంతో కళాకారులు వినాయక ప్రతిమలకు తుద్ది మెరుగులు దిద్ది విక్రయించేందుకు అనువుగా సిద్ధం చేస్తున్నారు. 12 నుంచి 16పీట్ల భారీ విగ్రహాలను ఈ యేడు లక్ష రూపాయల నుంచి 2లక్షల వరకు అమ్మకాలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. వినాయక మండప నిర్వాహకుల వినతి మేరకు కళాకారులు కొన్ని తయారు చేస్తున్నారు.దూల్‌పేట పరిసర ప్రాంతాలైన అప్పర్‌దూల్‌పేట, లోయర్‌దూల్‌పేట, రహీంపురా, శివలాల్‌నగర్, బడాబంగ్లా,జాలిహన్‌మాన్,బాలక్‌దాస్‌మన్, గంగాబౌలి,గండిహన్‌మాన్, మంగళ్‌హాట్ తదితర ప్రాంతాలలో విగ్రహాల తయారీ నిరవధికంగా కొనసాగుతుంది.మరి కొందరు కళాకారులు మాత్రం అప్పటికప్పుడు విక్రయించేందుకుగాను విగ్రహాలను తయారు చేస్తున్నారు.ఇదిలా ఉండగా విగ్రహాల తయారీకి అవసరమయ్యే ముడి సరుకుధరలు గత సంవత్సరంలో పోలిస్తే దాదాపు వందశాతం రెట్టింపు కావడంతో వినాయకప్రతిమల ధరలు భగ్గుమనే అవకాశాలున్నాయి.విగ్రహాల తయారీకిగాను ఉపయోగించే కొబ్బరిపీచు,ఐరన్,ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ ధరలు భారీ మొత్తంలో పెరిగిపోయాయి. గుజరాత్ రాష్ట్రం నుంచి దిగుమతి అయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ధరలు గత ఏడాది 350 రూపాయలు ఉండగా ఈయేడు 450 వరకు పెరిగింది. గత సంవత్సరం టన్నుకు 50వేల రూపాయలు ఉండగా ఈయేడు 60వేలకు పెరిగింది.అదే విధంగా కేరళ, గుజరాత్‌ల నుంచి దిగుమతి అయ్యే కొబ్బరిపీచు ధరలు సైతం పెరిగిపోయాయి.దీంతో విగ్రహాలధరలు కూడా చుక్కలనంటే అవకాశాలున్నాయి.

**కళాకారుల వలసలతో దూల్‌పేటలో తగ్గుతున్న గిరాకీ..** నగరంలోని పలు శివారు ప్రాంతాలకు వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులు వలసలు వచ్చి ఆయా ప్రాంతాలలోని ప్రధాన రహదారులపై గుడారాలు వేసుకుని విగ్రహాల తయారీని చేపడుతుండడంతో దూల్‌పేట విగ్రహాలకు గిరాకీ తగ్గుతోందని పలువురు కళాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శివారు ప్రాంతాలైన ఎల్‌బి నగర్, ఉప్పల్, అల్వాల్, ఐసిఐఎల్, రాజేంద్ర నగర్, నార్సింగి, తదితర ప్రాంతాలలోని ప్రధాన రహదారులపై గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్రాలనుంచి వలసలు వచ్చిన కళాకారులు ఆయా ప్రాంతాలలోవిగ్రహాలను తయారు చేస్తున్నారు. దూల్‌పేట ప్రాంతంలో తయారు చేసిన వినాయక విగ్రహాలకు ధరలు భారీగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు కళాకారులు తెలిపారు.

**పెరిగిన ముడిసరుకు ధరలు..** వినాయక ప్రతిమల తయారీకి వినియోగించే ముడిసరకు ధరలు అవకాశాలున్నంటాయి. గత యేడు ధరలతో పోలిస్తే ముడి సరుకు ధరలు వంద రెట్లు పెరిగిందని దూల్‌పేట కళాకారులు పేర్కొంటున్నారు. విగ్రహాల తయారీకి వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,కొబ్బరి పీచు, ఐరన్ ధరలు దాదాపుగా గత ఏడాది కంటే వందశాతం పెరిగాయని దీంతో తాము విగ్రహాల ధరలను కూడా పెంచక తప్పడంలేదని వారు పేర్కొంటున్నారు.

**జాడలేని మట్టి విగ్రహాల తయారీ..** వినాయక చవితిని పురస్కరించుకుని దూల్‌పేట ప్రాంతంలో తయారయ్యే వినాయక ప్రతిమలు దాదాపు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తోనే తయారవుతున్నాయి. మట్టి విగ్రహాల ఎక్కడో ఒక చోట కనిపిస్తున్నాయే తప్ప మరేమిలేదు. ప్రభుత్వం కాలుష్య నివారణలో భాగంగా మట్టి విగ్రహాలను తయారు చేయాలని కోరుతుండగా కళాకారులు మాత్రం వాటికి అంతగా గిరాకీ ఉండక పోవడంతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీకి అధికంగా మొగ్గు చూపుతున్నారు.

నగరం స్వాతంత్ర్య శోభను సంతరించుకుంది. ఆదివారం రాత్రి బల్దియా ప్రధాన కార్యాలయం త్రివర్ణ విద్యుత్ దీపాల కాంతులతో మెరిసిపోతూ ఇలా ఆకట్టుకుంది.

## గుదిబండి వెంకటరెడ్డికి 'సాంస్కృతిక సేవారత్న' పురస్కార ప్రదానం

చిక్కడపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: భీమన్న సాహితి నిధి, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఆరాధన సంస్థ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డికి 'సాంస్కృతిక సేవారత్న' పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో నిర్వాహక సంస్థ సంయుక్త కార్యదర్శి డాక్టర్ శోభాపేరందేవి అధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి హాజరై ఈ పురస్కారాన్ని అందించి గౌరవించారు. సాహి తికిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి శంకరరావు, భీమన్న సాహితినిధి అధినేత్రి, ప్రముఖ గాయనీ హైమావతి భీమన్న, అభినం దన సాంస్కృతిక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, కార్తీక డెవలప్సర్స్ అధినేత, ఆరాధన సంస్థ ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘ వరావు, శ్యామాగాయత్రి మ్యూజిక్ అకాడమి అధ్యక్షురాలు చిల్లా శివపార్వతి పాల్గొన్నారు.

# దేశ చరిత్రను విశ్వవ్యాప్తంగా తెలిపేందుకే అజాదికా అమృత్ మహోత్సవాలు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా అనేక మంది కార్యకర్తలు బిజెపి నగర కార్యాలయం నుంచి అంబర్‌పేట వరకు జాతీయ జెండాలతో కూడిన బైక్ ర్యాలీని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అజాదికా అమృత్ మహోత్సవాల పేరిట స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని చెప్పారు. భారత దేశ చరిత్రను, జాతీయ జెండా విశిష్టతను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృత, పద్మావెంకట్‌రెడ్డి, ఉమారమేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేష్, అధికార ప్రతినిధి చిట్టి శ్రీధర్, ఓబిసి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న డా.ఎన్.గౌతంరావు

# మునుగోడు ఉప ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ పోటీ
## - జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి ప్రకటన

**సైఫాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా మునుగోడ నియోజకవర్గంలో రానున్న ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించుతున్నామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రకటించారు. మునుగోడు నియోజకవర్గంలో రెడ్ల భూస్వామ్య దోపిడీ కులాల పార్టీలు బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలు తమ అధిపత్య రాజకీయాలకు తెరలేపారని, వారి నాయకత్వంలో 50 సంవత్సరాలు నియోజక వర్గంలోని దళిత బహుజన ప్రజలు తీవ్ర అణిచివేత, అన్యాయానికి, మోసానికి, ద్రోహానికి గురైనారని ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దోపిడీ పార్టీల నాయకత్వ డ్రామలను పెద్ద ఎత్తున వ్యతిరేకించకపోతే మునుగోడులో దళిత బహుజనులకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. సామాజిక న్యాయం కోసం, రాజకీయ అధికార సాధన కోసం మునుగోడు ఉప ఎన్నికలను ఒక సాధనగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సిల్వేరి వసంతరావు, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, నాయకులు మద్దెల ప్రవీణ్‌కుమార్, హర్షలరాజు పాల్గొన్నారు

# దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుదాం : రామన్‌గౌడ్ పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** గత నెల రోజులుగా రోజు, రోజుకు కురుస్తున్న వర్షాల వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయని దీంతో రోగాల భారిన ప్రజలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్ సూచించారు. ఆదివారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు ఉత్పత్తి చెందడంతో డెగ్యూ, మలేరియా, జ్వరం తదితర విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, రోగాలు ఎక్కువైతే మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దోమల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ళను నిల్వ ఉంచుకోరాదని ఆయన సూచించారు. దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అందరం కృషి చేస్తామన్నారు.

జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి దోమల నివారణకై ప్రచారం నిర్వహిస్తున్న జి.రామన్‌గౌడ్

# వరద బాధితులకు బియ్యం పంపిణీ

**బేగంబజార్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు మునిగి ఆర్థికంగా నష్టానికి గురైన బాధితులకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నేత లు మంచి మనస్సుతో ఆపన్న హస్తం అందిం చారు. వారి సహాయార్థం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సుదర్శన్ ప్రసాద్‌తివారి సారథ్యంలో నాంపల్లి గాంధీభవన్‌లో ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం బస్తాలను అందచేశారు. వివిధ బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లకి వరద ప్రభావం పరవళ్లు తొక్కడంతో నిత్యావసరా లు, ఇతర సామాగ్రి తడిసి ఆర్థికంగా ఎంతో దెబ్బతిన్నారు. వారిని మానవీయ దృష్టి తో తమ సహృదయతను చాటారు. సుమారు 100మందికి 25కేజీల చొప్పున బియ్యంబస్తాలను పంపిణీ చేశారు. బాధితులకు మరిన్ని చోట్ల బియ్యం పంపిణి చేస్తామని తివారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి కాంగ్రెస్ నాయకులు నాగేష్‌ముదిరాజ్, మధుసూధన్‌గుప్త, కోట్లకృష్ణకుమార్, వచన్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేస్తున్న సుదర్శన్ ప్రసాద్ తివారి

# జివిఆర్ కరాటే అకాడమీ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జివిఆర్ కరాటే అకాడమీ అంతర్జాతీయ స్థాయి సంతరించుకుంది. అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ అందించేలా ఆది వారం నారాయణగూడలో మరో జివిఆర్ కరా టే అకాడమీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీని యర్ న్యాయవాది ఎస్.అశోక్ ఆనంద్‌కు మార్, డాక్టర్ కృష్ణారెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ శివరామ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కరాటే అకాడమి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మన దేశంలో క్రీడల పట్ల యువత ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కామన్‌వెల్త్ క్రీడల్లో దేశం గర్వించేలా మన క్రీడాకారులు ఎన్నో పథకాలు సాధిస్తున్నారని పేర్కొన్నా రు. పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో సరైన శిక్షణ అందిస్తే అన్ని రంగాల్లో ముందుంటారని అన్నా రు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమి డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి, కరీం, స్నిగ్ధ, సు భాష్, అమృత, పాండు, గుణ సంతోషిని, పవన్ తేజ్, నందిని, నిధి, ప్రశాంతి, రాజన్, ప్రణీత్‌రె డ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కరాటే అకాడమి ప్రారంభిస్తున్న అశోక్ ఆనంద్‌కుమార్, చిత్రంలో డాక్టర్ కృష్ణారెడ్డి, శివరామకృష్ణ, జిఎస్ గోపాల్‌రెడ్డి తదితరులు

# బిసిల డిమాండ్ల సాధన కోసం రేపు 'చలో ఢిల్లీ'
## - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చట్ట సభలలో బిసిలకు 50 రిజర్వేషన్‌లు కల్పించాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, జనగణన లో కులగణన చేపట్టాల ని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న 'చలో ఢిల్లీ' ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన నాయకుల సమావేశం ఆదివారం బిసి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు లాల్‌కృష్ణ నాయ కత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రుల నివాసాలను ముట్టడిస్తామని, ప్రతిప క్షాలపై వత్తిడి పెంచుతామని చెప్పారు. కుల గణన చేపట్టాలని 8 రాష్ట్రాల అసెంబ్లీలు తీర్మానం చేశాయని, 16 రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, పార్లమెంట్‌లో టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపి ఎంపిలను పార్లమెంట్‌ను స్తంభింపజే యాలని కోరారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తాండూరు రాజ్‌కుమార్, అనంతయ్య, వేముల రామ కృష్ణ, ఉదయ్‌నేత, చంటి ముదిరాజ్‌తోపాటు వందలాది మంది కార్యకర్తలు రైళ్ళలో బయలుదేరి వెళ్ళారు.

# మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుల వివాదంపై సమన్వయకమిటీ ఏర్పాటు

**చిక్కడపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మున్నూరుకాపులు ఐక్యమై సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని మున్నూరుకాపు మహాసభ పరిరక్షణ సమితి సమావేశం ఏకాభిప్రాయడంతో పిలుపునిచ్చింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మున్నూరుకాపు మహాసభ పరిరక్షణ సమితి సమావేశం చేశారు. సకినాల సుధాకర్ అధ్యక్షతన జరిగింది. నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారికి కూడా మహాసభలో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది. తమ జెండాలు, ఎజెండాలు పక్కనబెట్టి త్యాగాలకు సిద్ధపడినప్పుడే కుల అభివృద్ధి జరుగుతుందని పలువురు ప్రతినిధులు అభిప్రాయాన్ని వ్యక్తం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మున్నూరుకాపు మహాసభ ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మణ్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో ఈ వర్గాలు అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా సంఘాన్ని బలోపేతం చేసే దిశలో భాగంగా సమన్వయకమిటీని ఏర్పాటు చేశారు. ఇరువురు అధ్యక్షులతో మాట్లాడి చర్చించి ఒప్పించేందుకు నియమించిన సమన్వయకమిటీలో సకినాల సుధాకర్, కోడికంటి శ్రీనివాస్, డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్లు, ఇనుముల రాజు, డాక్టర్ బాల శ్రీనివాస్, ఆవుల రమేశ్, డాక్టర్ పిఎల్ఎన్.పటేల్, బిళ్ళకంటి శ్రీనివాస్, ఉగ్గే శ్రీనివాస్, లవంగాల అనీల్, విటోబా, బేతి శ్రీధర్, గోపిశెట్టి ప్రమోద్, చెలిమెల ప్రదీప్, మాలి కరుణాకర్ తదితరులు మహాసభ అధ్యక్షుల వివాదం పరిష్కారకోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

మున్నూరుకాపు మహాసభ పరిరక్షణ సమితి సమావేశం

# ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శ్రావణ మాస బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 3వ వార్డు బాలంరాయి అన్నా నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు ప్రభాకర్, బస్తీ నాయకులు కుమార్, రాజు సింగ్, సురేశ్, సోమయ్య, టిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

**పూజలో పాల్గొన్న జంపనప్రతాప్ :** శ్రావణ మాస బోనాల జాతరను పురస్కరించుకొని కంటోన్మెంట్ 3 వ వార్డు అన్నా నగర్ శ్రీ పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు జంపనప్రతాప్‌ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్దెల యాదగిరి, సుదర్శన్, మురళీ, బాబు, మహేశ్, దేవులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : శ్రీగణేష్**

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని శ్రీగణేష్ ఫౌండేషన్ అధినేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నానగర్‌లో పోచమ్మ ఆలయం, రసూల్‌పురాలో బీరప్ప మైసమ్మ దేవాలయాల్లో బోనాల ఉత్సవాల్లో అయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కార్గోలో రాఖీలు పంపవచ్చు
## ఏటీఎం క్రిష్ణ మూర్తి

**కంటోన్మెంట్, అగస్టు 7, ప్రభాతవార్త :** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని టీఎస్ ఆర్టీసి కార్గో సెంటర్ల నుంచి రాఖీలు పంపవచ్చని ఆర్టీసి రంగారెడ్డి జిల్లా ఏటీఎం కె.క్రిష్ణమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాఖీలు అన్నా చెల్లెళ ప్రేమానురాగం కోసం నేరుగా వెళ్లలేని స్థితిలో ఉన్న వారు ఆర్టీసి కార్గో ద్వారా రాఖీలు పంపవచ్చని ఆయన తెలిపారు. హైదరాబాద్ ఎం.జి.బి.ఎస్, సికింద్రాబాద్‌లోని జెబిఎస్, వికరాబాద్, పరిగి, తాండూరు కార్గో కేంద్రాల నుంచి వివిధ జిల్లాలకు రాఖీలు ఆర్టీసి పార్శిల్ ద్వారా పంపవచ్చని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9154298733, 9154298865, నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## శ్రావణ మాస సందర్భంగా పూజలు

పూజలో పాల్గొన్న ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**అప్జల్‌గంజ్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం నార్సింగ్‌లోని మచిలేశ్వర్ శివాలయంలో తెలంగాణ భజరంగ్‌సేనా ప్రతినిధి కుటుంబ సమేతంగావెళ్లి రుద్రాభిషేకం, పాలభిషేకం తదితర పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రవీణ్‌దూబే, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

**ఘట్‌కేసర్ :** ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.

# 'మానవతపై దాడి' పుస్తకావిష్కరణ
## - పాల్గొన్న కర్నాటక హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎన్.నాగమోహన్‌దాస్

**చిక్కడపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** గుజరాత్ నరమేధంపై మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సివిల్ సర్వెంట్స్ ఉమ్మడిగా నిర్వహించిన స్వతంత్ర్య ధర్యాప్తు నివేదిక 'మానవత'పై దాడి పేరుతో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాట క హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎన్.నాగమోహన్‌దాస్ హాజరై ఆ విష్కరించి ప్రసంగించారు. తీస్తాసెతల్వాద్ వెలుగులోకి తెచ్చిన అనేక అంశాలు నిరా దారాలని భావించిన సుప్రీంకోర్టు ధర్మాస నం ఆమెను విచారించాలని ఆదేశించి విష యాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని లౌకిక, అభ్యుదయ ప్రజాతంత్ర వామపక్ష ప్రచారణ సంస్థలు ఉమ్మడిగా ఈ నివేదికను ప్రచారించాయని తెలిపారు. తీస్తా సెతల్వాద్‌పై జరుగుతున్న విషపుదాడిని తిప్పి కొట్టడానికి ఈ రచన విస్తృతంగా ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొండూరి వీరయ్య, అఖిలభారత న్యాయవాదుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీతా రామస్వామి(హెచ్‌బిటి), గుడిపూడి విజయారావు, మోహన్‌రెడ్డి, బలరెడ్డి, డి.కృష్ణారెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** పార్సిగుట్ట న్యూఅశోక్‌నగర్‌లో ఎంఆర్‌పీ ఎస్ ఎంఎస్‌పీ హైద్రాబాద్ జిల్లా నాయకుడు మల్లిఖార్జున్ మాదిగా ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్స వేడుకలను జరుపుకున్నారు. బస్తీనాయకులు, పారిశుధ్య కార్మికులు, వికాలంగుల స మక్షంలో వేడుకలను జరుపు కున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వేలాధి మందికి ఉచితంగా ఆపరేషన్‌లు జరుగడం ఆప్పు టి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలువేనని నిర్వాహకులు గుర్తు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ బస్తీ అధ్యక్షుడు మల్లేష్, బాచి, పర్వతాలు, దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రావుల యాదగిరి, ఎంఎంఎస్ సికింద్రాబాద్ ఇన్చార్జ్ సుజాత మాదిగ, శ్రీరాములు, ప్రవీన్, మహ్మద్ హాజీ, నవీన్, మహేష్, సాయికుమార్, రాజులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకులు



వెనుతిరగని వెన్నెల నవలా సంపుటిని ఆవిష్కరించిన దృశ్యం

# ఈ కాలపు యువతులకు 'కరదీపిక' 'వెనుతిరగని వెన్నెల నవలా' ఆవిష్కరణ

**చిక్కడపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.గీతమాధవి నవల 'వెనుతిరగని వెన్నెల' ఆవిష్కరణ సభ ఆదివారం బాగ్‌లింగంపల్లి సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో జరిగిన ఆ కార్యక్రమాన్ని వంశీ సంస్థల అధినేత, ట్రస్టీ, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహించారు. ప్రముఖ సాహితీ విమర్శకులు ఎస్.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి హాజరై ఈ నవలా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకర్, సిహెచ్.సుశీల తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ నవల ప్రతి చిన్న కష్టానికి కుంగిపోయే ఈ కాలపు యువతులకు 'కరదీపిక'గా ఉపయోగపడుతుందని, తప్పకుండా చదివి తీరాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి సుధాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**దౌల్తాబాద్ :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సంధర్భంగా మండల కేంద్రంలోని ఎంఎంఎస్ కార్యాలయం నుండి మహాత్మగాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఆధ్యాత్మికతకు నెలవు పావన నర్మదా పరిక్రమ : డా. కెఐ.వరప్రసాదరెడ్డి

నమామి దేవి నర్మదే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వరప్రసాదరెడ్డి, విజయలక్ష్మి, సంధ్య

**రవీంద్రభారతి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నర్మద పావన నదీమతల్లి అని, ఈ నదీతీరంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు విలసిల్లడమే కాకుండా ఎందరో తపోధనులు నేటికీ ఉన్నారని, నర్మదా పరిక్రమ ఆధ్యాత్మికతకు నెలవుగా భాసిల్లుతోందని శాంత బయోటెక్నిక్స్ అధినేత డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. భారతదేశంలోని నదీనదాలు మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమేనని, వాటి చరిత్ర మానవ జీవితంతో ముడిపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతి 2వ అంతస్తులోని ప్రివ్యూ థియేటర్‌లో అచ్చంగ తెలుగు ప్రచురణల నుండి వెలువడిన యల్లాప్రగడ సంధ్య రచించిన సమామి దేవి నర్మదే పుస్తకా విష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరప్రసాదరెడ్డి ఆత్మీయ అతిథులు మురళీకృష్ణ, తాతామధు, పొత్తూరి విజయలక్ష్మి, వాడ్రేవు చినవీరభద్రుడు తదితరులతో కలిసి సమామి దేవి నర్మదే (నర్మదా పరిక్రమ యాత్రానుభవ కదంబం) పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రి సంధ్య నర్మద నది పరిక్రమలోని తన అనుభవాలను ఆయా పుణ్యక్షేత్రాల మహత్యం, సనాతనధర్మం గురించి అక్షరరూపంలో కళ్లకుకట్టారని ఆమె ఎంతగానో అభినందించారు. కేవలం పర్యాటక ప్రదేశంగా దర్శించడానికి కాకుండా అనేక పురాణాలు, వాగ్మయ చరిత్ర నుండి శ్లోకాలను సోదాహరణంగా తీసుకొని ఆశక్తి కల్గించేలా రచించారని కొనియాడారు. పొత్తూరి విజయలక్ష్మి అధ్యక్షోపన్యాసంలో రచయిత్రి నర్మదా నది, దాని పరిక్రమ ప్రాముఖ్యతను, ఆయా పుణ్యక్షేత్రాల వివరాలను అందరికీ తెలిసేవిధంగా సవివరంగా తెలిపారని, ఈ పుస్తకం తీర్థయాత్రలకు, పర్యాటకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ రచయిత్రి పరిచయం కావించారు.

# ప్రజల హృదయాలను తట్టేది మాతృభాషే
## - రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి

**రవీంద్రభారతి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రచయితల రచనలన్నీ ప్రజలందరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో ఉండాలని, అర్థంకాకపోతే కంఠశోష తప్ప ప్రయోజనం ఉండదని, అందుకే ప్రజల హృదయాలను తట్టే మాతృభాష... వాడుకభాషలోనే ఉండాలని తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో దర్పణం సాహిత్య వేదిక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, సాహిత్య వేదిక సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం డా. రాయారావు సూర్యప్రకాష్‌రావు సంపాదకత్వంలో డా. సూర్యప్రకాష్‌రావు సంకలనం చేసిన భావదర్పణం కవితా సంకలనం, డా. చీదెళ్ళ సీతాలక్ష్మి రచించిన సీతమాట ద్విశతి ఆవిష్కరణ మహోత్సవంతోపాటు కవిసమ్మేళనం వైభవోపేతంగా జరిగాయి. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు మూడు సమావేశాల్లో కవిసమ్మేళనం జరిగిన అనంతరం మధ్యాహ్నం 2.30 జరిగిన సభాకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీదేవి సీతమాట పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. రచయిత్రి డా. చీదెళ్ళ సీతాలక్ష్మి తన మనస్సులోని భావాలను స్వేచ్ఛగా గ్రాంధీక పదాలు లేకుండా సరళమైన తెలంగాణ మాండలికభాషలో అద్భుతంగా వ్యక్తీకరించడం శ్లాఘనీయమని కొనియాడారు.

రెండు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న శ్రీదేవి, దేవదాసు, సూర్యప్రకాష్, సీతాదేవి

# జాతి జనగణన జరిగి తీరాల్సిందే
## లేదంటే ఢిల్లీకోటపై దండెత్తుతాం - ఢిల్లీలో జాతీయ ఓబిసి మహాసభ డిమాండ్

**హైదరాబాద్ , ఆగస్టు 7 , ప్రభాతవార్త :** జాతి జనగణన జరిగి తీరాల్సిందేనని లేదంటే ఢిల్లీకోటపై దండెత్తుతామని జాతీయ ఓబిసి మహా సభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో జరిగిన మహా సభ లో పలువురు వక్తలు మాట్లాడారు. జాతీయ జనగణనలో దేశంలో బిసి కుల గణన జరిగి తీరాల్సిందేనని, బిసి గణనపై కేంద్రం కాదు, కూడదు అంటే పార్లమెంటు ఎన్నికల ముందు లక్షలాది మంది బిసిలతో ఢిల్లీ పై దండెత్తి ఢిల్లీ కోటను ముట్టడిస్తామని జాతీయ ఓబిసి మహా సభ హెచ్చరించింది. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తారో లేదో కేంద్రం తన వైఖరిని వెల్లడించాలని, లేదంటే వచ్చే ఎన్నికల్లో బిసిల తడాఖా ఏందో కేంద్రానికి రుచి చూపిస్తామని తెలియజేసింది. ఆదివారం నాడు 

# నియోజకవర్గమే నాకు ఇల్లు... మంత్రి సబితారెడ్డి

ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** నియోజకవర్గమే తన ఇల్లుగా... ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి ఒక కుటుంబ పెద్దగా అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచిస్తూ మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ తిరుమలనగర్, శ్రీ సాయిహోమ్స్ కాలనీల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తమప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రిని కాలనీ సంక్షేమ సంఘాలు, కాలనీవాసులు, ప్రత్యేకంగా మహిళలు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సబితారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని తన స్వంత ఇంటిగా భావించి ఇక్కడి ప్రజల సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నానని అన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి నీటి సరఫరా, రహదారుల విస్తరణ, పకడ్బందీగా భూగర్భ డ్రైనేజీలు, వరదనీటి కాలువలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలను నిర్మిస్తున్నామని సబితారెడ్డి స్పష్టం చేశారు. మురికికూపంగా మారిన చెరువులపై ప్రత్యేక దృష్టి సారించి ఆహ్లాదాన్ని అందించే విధంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చప్పిడి సంతోష్‌రెడ్డి, కార్పొరేటర్లు రామిడి కవితా రాంరెడ్డి, సంరెడ్డి స్వప్నవెంకట్‌రెడ్డి,బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి,ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, మాజీ సర్పంచ్‌లు ముత్యాల కృష్ణ, రామిడి రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రావణ మాస బోనాల ఉత్సవాలు

అమ్మవారి దర్శనంలో పాల్గొన్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, లింగాల రాహుల్‌గౌడ్

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అసోసియేషన్ సబ్యులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీదుర్గామైసమ్మ దేవాలయంలో ఆదివారం బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, బీసీ నాయకుడు గట్ల రవీంద్ర, మందుల శ్రీధర్‌రాజ్, వాయుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేటలో...** కొత్తపేట గ్రామంలో నిర్వహించిన బోనాల జాతర ఘనంగా అమ్మవారికి గ్రామ ప్రజలు కాలనీవాసులు పెద్దఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సంగీత విభావరి ఏర్పాటు చేశారు. జాతరలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్‌గౌడ్ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల నాగేశ్వర్‌రావు, సాగర్‌రెడ్డి, లింగాల నిఖిల్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, తోట శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సవాల్లో పాల్గొన్న రాంరెడ్డి...** కొత్తపేటలో జరిగిన బోనాల జాతరలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు రామ్‌రెడ్డితో పాటు లింగోజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, నర్సింహయాదవ్, కిషోర్‌గౌడ్, చిలక మధుసూదన్‌రెడ్డి, బండా సురేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు.. వెలకట్టలేని దివ్యౌషధం: డాక్టర్ సంతోషిణి

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

**సైదాబాద్,ఆగస్టు 7 ప్రభాతవార్త:** తల్లిపాలు చిన్నారులకు వెలకట్టలేని దివ్యౌషధంగా పనిచేస్తుందని అవేర్ గ్లెనిగల్ గ్లోబల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్‌లు డాక్టర్ సంతోషిణి, డాక్టర్ లక్ష్మిలు అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తల్లిపాలు లిక్విడ్ గోల్డ్ వంటిదని, వెలకట్టలేనిదని అన్నారు. ఆరునెలలపాటు పిల్లలకు తల్లిపాలు ఇస్తే శిశువుల్లో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. అంతేగాకుండా పాలిచ్చే తల్లుల్లో రొమ్ము కాన్సర్ వచ్చే ప్రమాదం కూడా చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ పెడియాట్రీషియన్ డాక్టర్ మార్కండేయులు, ఆసుపత్రి సిఒఓ డాక్టర్ సత్వీందర్ సింగ్ సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ ఇ బిలాల్‌ను సందర్శించిన సుందర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణికాలనీలోని మజీద్ ఇ బిలాల్ నిర్వాహకులు 'మా మజీదు సందర్శనకు ఆహ్వానం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో యాకుత్‌పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి పాల్గొని మజీదును సందర్శించారు. సమాజంలో ఐక్యత, శాంతి సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించడానికి, ఇస్లాం, ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించడానికి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుందర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని, ఇతర మతస్తుల మనోభావాలను ప్రతిఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా పోచమ్మ బోనాలు

**వనస్థలిపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** బోనాల పండుగను పురస్కరించుకొని ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ వనస్థలిపురం డివిజన్ హస్తినాపురం ఈస్ట్ కాలనీలోని శ్రీ దుర్గా పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం టిఆర్ఎస్ యువనాయకులు రమణ్‌యాదవ్ ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భూపతిరెడ్డి, భానుప్రకాష్, శరణ్, విజయేష్, శశి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎంసిపిఐయు రాజీలేని పోరాటం

**సరూర్‌నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని ఎంసిపిఐయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్ర మోని పురుషోత్తం అన్నారు. బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడలోనున్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లాకార్యవర్గ సభ్యురాలు బి.సుజాత అధ్యక్షతన ఎంసిపిఐయు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం పార్టీ చేపట్టే కార్యక్రమాలను వివరించి దిశానిర్దేశనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలన వల్ల సామాన్యుల బతుకులు భారంగా మారాయన్నారు. విద్యుత్, బస్సుఛార్జీల పెరుగుదలతో ప్రజలు, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు గాక నిరు పేదలు అల్లాడుతున్నారని ఆయన వివరించారు. ఈ సమస్యలపై పార్టీ పోరాటాలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ రాజు, జగదాంబ, సంధ్యారాణి, రావుల ఝాన్సీ, నాగేంద్రమ్మ, జి.కృష్ణ, జగన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బేతి

కుమ్మరికుంట బస్తీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నేతలు

**ఉప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో కుమ్మరికుంటలో మురుగునీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టిఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు కుమ్మరికుంటవాసులతో కలిసి ఎమ్మెల్యే బేతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కుమ్మరికుంటలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, దీనిపరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కుమ్మరికుంట వాసులు యాదగిరి, పోచయ్య, నరసింహా, సతీష్, ఇస్తారి, వెంకట్‌రెడ్డి, హేమలత, రామచంద్రు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ కార్తికేయను అభినందించిన అమరవాది

కార్తికేయను సన్మానిస్తున్న అమరవాది లక్ష్మీనారాయణ

**సైదాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** హిమాలయాలలోని అత్యంత ఎత్తైన శిఖరాల్లో లడఖ్‌లోని 6270 మీటర్ల ఎత్తున ఉన్న కంగ్ యాట్సే-2 పర్వత శిఖరం, 6240 మీటర్ల ఎత్తున ఉన్న దోజో జొంగో పర్వత శిఖరాన్ని కేవలం 70 గంటలలో పడకంటి విశ్వనాథ్ కార్తికేయ అధిరోహించాడు. 2021లో రష్యాలోని టెరస్కాల్, ఈ ఏడాది నేపాల్‌లోని మౌంట్ నగర్ శాంగ్, ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను, మన దేశంలోని ఫ్రెండ్‌షిప్ పీక్‌ను అధిరోహించడం జరిగింది. బాలానగర్‌కు చెందిన పడకంటి రాజేంద్రప్రసాద్ లక్ష్మి కుమారుడైన విశ్వనాథ్ కార్తికేయ (13) ప్రపంచ రికార్డు నెలకొల్పిన సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ శాలువ కప్పి అభినందించారు. భవిష్యత్తులో కార్తికేయ మరిన్ని రికార్డులు నెలకొల్పాలని, మన దేశప్రతిష్టనుమరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌గుప్తా, ఉప్పల చంద్రశేఖర్, దారం సతీష్, పిఆర్ఓ పోకల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో రోగాలకు చెక్ : యోగా గురువు హరినాథరావు

**నేరేడ్‌మెట్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆరోగ్యం మన జన్మహక్కు దానిని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని ప్రముఖ యోగా గురువు హరినాథరావు పేర్కొన్నారు. ఆదివారం వినాయక్‌నగర్‌డివిజన్ పరిధి శ్రీ సాయినగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పతంజలి యోగ సమితి ఉచిత యోగ శిక్షణ కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం యోగ చేయడం ద్వారా ఆరోగ్యసమస్యలు లేకుండా జీవించవచ్చన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకన్నగౌడ్ మాట్లాడుతూ సంక్షేమ సంఘ భవనంలో ఉదయం 5:30గంలనుండి 7గంల వరకు యోగాపై తరగతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు భాస్కర చారి, రంపె చంద్రమౌళి, బుగ్గ ఉపేందర్, వెంకటేష్ చారి, రొయ్యల క్రిష్ణ, వెంకటేష్ శ్యామల, సోమేష్ లింగాయత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**హయత్‌నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆయన డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్‌తో కలిసి డివిజన్‌పరిధిలోని బంజారాకాలనీలో పర్యటించారు. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా, మెదడువాపు, చికెన్‌గున్య వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. దోమల నివారణలో భాగంగా సంపులు, కూలర్లు, డ్రమ్ములు, నీటితొట్టెలు, పూలకుండీలలో నీటిని ఎప్పటికపుడు తొలగించాలని సూచించారు. ఇంటితో పాటు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెత్తను ఎప్పటికపుడు తడి, పొడిచెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలలో వేయాలన్నారు.

# మంద కృష్ణ వల్లే పేదలకు ఆరోగ్యశ్రీ అమలు: ఎమ్మార్పీఎస్

**సరూర్‌నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమాల ఫలితంగానే పేదలకు ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు వెల్లడించారు. బాలాపూర్ చౌరస్తాలో ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చేసిన పోరాటాలవల్లే నాడు ఆరోగ్యశ్రీకి అంకురార్పణ జరిగిందన్నారు. కార్యక్రమంలో బొర్ర రవి మాదిగ, శాగంటి పుల్లయ్య, కొంద్రు దాసుప్రకాశ్, తొట్ట శ్రీనివాస్, చింతుల్ల చిన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా లోక్‌అదాలత్

**ఉప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇదివరకు కేసులు నమోదై రాజీ పడుటకు వీలైన కేసుల సత్వర పరిష్కారానికి ఈనెల 8వ తేది నుంచి 13 వరకు హస్తినాపురం కోర్టులో మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సిఐ గోవిందరెడ్డి తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు ప్రీ మెగా అదాలత్ నిర్వహిస్తారని,ఈ లోక్‌అదాలత్‌లో ఐసిసి సెక్షన్లు 337, 338, 279, 447, 427,448, 323, 324, 325,504,506,509, 498ఏ, 420, 406,188 ఐపిసి ప్రకారం నమోదైన కేసులతోపాటు, డిస్పాస్టర్ మేనేజమెంట్ యాక్ట్ ప్రకారం నమోదైన కేసులు, గేమింగ్, టోబాకో, మైన్స్‌అండ్ మినరల్స్, ఎక్సైజ్ చట్ట ప్రకారం నమోదైన కేసులను ఇరువర్గాలు రాజీ పడినట్లు అయితే పైన తెలిపిన తేదిలలో కోర్టుకు హాజరు కావచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి : కాలనీవాసులు

**తుర్కయాంజాల్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులనుండి కురిసిన వర్షంతో దెబ్బ తిని గుంతలు ఏర్పడడంతో విద్యార్థులు, వాహనదారులు బయటికి వెళ్లాలంటే భయపడిపోతున్నారు. ఇంటినుండి స్కూల్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకు నరకయాతన అనుభవిస్తున్నామని పిల్లలు, తల్లిదండ్రులు, కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 22, 23, 24వ వార్డులోని తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారులన్నీ దెబ్బతినడంతో కాలనీలకు అనుసంధానంగా ఉన్న రోడ్లగుండా వాహనదారులు వెళ్లడంతో ఆ రోడ్లు కూడ గుంతలమయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేసామని అంటున్నారు. ఎక్కడ ఏ అభివృద్ధి జరిగిందో తెలపాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీలో తిరిగి ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలుసుకోవాలన్నారు. ఎలక్షన్లు వస్తేనే కానీ ప్రజాప్రతినిధులు

గుంతల రోడ్లతో వాహనదారుల ఇబ్బందులు పడుతున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో) బురదలోనుండి పాఠశాలకు వెళుతున్న చిన్నారులు

కాలనీలకు వస్తారని గెలిచిన తర్వాత ఇంతవరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండున్నర సంవత్సరాలు కావస్తున్న రోడ్లు బాగుచేయలేదని కాలనీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడేఉందన్న చందంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని ఎత్తేయాలి: మేయర్ పారిజాత

చేనేత కార్మికుల దినోత్సవంలో పాల్గొన్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్,ఆగస్టు 7 ప్రభాతవార్త:** చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని కేంద్ర ప్రభుత్వం ఎత్తేయాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గాంధీ భవన్‌లో జరిగిన జాతీయ చేనేత కార్మికుల దినోత్సవానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలో చేనేతకార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. కరోనా తర్వాత నేతన్నల బతుకులు ఛిద్రమయ్యాయని, చేనేత కార్మికుల సంక్షేమం కావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్,వరలక్ష్మి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ బెండా ఎగుర వేయాలి

తిరంగా ర్యాలీని ప్రారంభిస్తున్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** జాతీయ భావాన్ని చాటి చెప్పడానికి ప్రతీ ఒక్కరూ ఇంటిపై జాతీయ బెండాను ఎగురు వేయాలని బిజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవాల లో భాగంగా మలక్‌పేట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగ్ జెండా బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 9 నుంచి ప్రతీ ఇంటికి ప్రభుత్వం జాతీయ బెండాను అందచేస్తుందని తెలిపారు. 13న పార్టీ ఆధ్వర్యంలో బూత్, డివిజన్, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నాయకులు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేస్తారని, 14న స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పుష్పాభిషేకం, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్, కోశాధికారి రమేష్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మా, రామారావు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం : గంధం జ్యోష్ణ

**రామంతాపూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ సర్కిల్‌కు చెందిన పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి చెక్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముత్యాల మధుకు రూ.22వేలు, తుడి జాన్‌కు రూ.16 వేలు, కల్యాణికి రూ.60వేలు, సత్యనారాయణకు రూ.48 వేలు, ప్రవీణ్‌కు రూ.40వేలు, ముత్యాలుకు రూ.28 వేల చెక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పివిటి మార్కెట్లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

**ఎల్.బి.నగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కొత్తపేటలోని పివిటి మార్కెట్లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పివిటి మార్చంట్ కమిటీ అధ్యక్షుడు కైరంకొండ ధనుంజయ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పివిటి మార్కెట్ ఫౌండర్స్ కమిటీ ఉపాధ్యక్షుడు చేనేత విభాగం తెలంగాణ అధ్యక్షులు బడుగు దానయ్య పాల్గొని మాట్లాడుతూ చేనేత వృత్తివారికి దేశవ్యాప్తంగా మరోసారి గుర్తింపు వచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు చేనేత వృత్తిని ఆదుకొని పరిశ్రమను రక్షించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కైరంకొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బొడ్డు శ్రీధర్, బువనగిరి శ్రీనివాస్, తడక కృష్ణ, చెరుకు బిక్షపతి,రాపోలు సురేష్, పోచయ్య, ప్రసాద్‌కుమార్, రెడ్డయ్య, రాజేంద్రప్రసాద్, రచ్చ రాజు పాల్గొన్నారు.

# దళిత బంధు ద్వారా దళితులకు ఎంతో మేలు : ఎమ్మెల్యే బలాల

ఎమ్మెల్యే బలాలను సన్మానిస్తున్న దాస్‌రావు, రామచందర్

**మలక్‌పేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** దళిత బంధు పథకం ద్వారా దళితులకు ఎంతో మేలు జరుగుతుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లో దళితబంధు లబ్దిదారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధుకు 100 మందిని ఎంపిక చేయగా వారందరికీ దళిత బంధు మంజూరైందని అందులో సుమారు 92 మందికి నిధులు మంజూరయ్యాయని, 2వ విడతలో 1500ల మంది లబ్దిదారుకు దళితబంధు మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తీగల సునరితారెడ్డి, మహ్మద్ అస్లాం, రాష్ట్ర దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు బట్టు దాస్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాంచందర్, నాయకులు తీగల అజిత్‌రెడ్డి, గౌరశెఖర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో చేనేతకు వెలుగులు, ఆధునికత అద్దుకొని పూర్వ వైభవం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని అనంతవేణినగర్‌లో శ్రీ భావన ఋషి దేవ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ